RNI-TELTEL/2017/72695

1 ఫిబ్రవరి 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :331

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## టాప్-10 కుబేరుల్లో చోటు కోల్పోయిన గౌతమ్ అదానీ

- 84.4 బిలియన్ డాలర్లతో 11వ స్థానానికి పరిమితం
- మూడు రోజుల్లో 34 బిలియన్ డాలర్ల నష్టం
- 82.2 బిలియన్ డాలర్ల సంపదతో 12వ స్థానంలో ముకేశ్ అంబానీ

వివరాలు 2లో..



## విపక్ష సభ్యులకు సమయం ఇస్తాం



- బీఆర్ఎస్‌కు జాతీయ స్థాయిలో ఆదరణ లభిస్తున్నది
- కేంద్రం చెప్పుచేతల్లో గవర్నర్లు
- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వెల్లడి

వివరాలు 2లో..

# మోదీ పాలనలో బాగుపడ్డది అదానీయే

ఎవరి పాలన అరిష్టం ఈ దేశానికి? ఈటల రాజేందర్ పార్టీ బీజేపీ 2014లో ఎన్ని మాటలు చెప్పింది? ప్రజలు జన్‌ధన్ ఖాతాలు తెరిస్తే, ధనాధన్ 15 లక్షలు ఆ ఖాతాలలో వేస్తానని మోదీ చెప్పిండు. ఏమైనయ్ ఆ 15లక్షలు? ఎవరికి పోయినయ్? అవన్నీ ఒక్కడి ఖాతాలనే పడ్డయ్. వాడు ప్రపంచంలోనే కుబేరుడై కూసున్నడు. ఆ ఒక్కడే బాగుపడ్డడు. దేశం మొత్తం బాగుపడ్డదని బీజేపోళ్లు చెప్తున్నరు. మోదీ ప్రాపకం వల్ల దొంగ సొమ్ము, మందిసొమ్ము తిని అదానీ అనేటోడు ఒక్కడే బాగుపడ్డడు. మోదీ మస్తు మాటలు చెప్పిండు. 2022 కల్లా ఇండ్లు లేని పేదోళ్లందరికీ ఇండ్లు ఇస్తానన్నడు. రైతుల ఆదాయం డబుల్ చేస్తానన్నడు. ఇంటింటికి నల్లాపెట్టి నీళ్లిస్తా అన్నడు. కరెంటు లేని ఊరుండదన్నడు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలిస్తానని కూడా చెప్పిండు. అమెరికావాళ్లే వచ్చి వీసాల కోసం క్యూ కట్టేలా 2022కల్లా భారతదేశాన్ని భూతల స్వర్గం చేస్తానన్నడు. 2022 అయిపోయి 2023కు వచ్చినం. జరిగినయా ఏమైనా? మోదీ పాలనే దేశానికి అరిష్టం.

- మోదీ పాలన దేశానికి అరిష్టం... హుజూరాబాద్‌లో కేటీఆర్ గర్జన
- ప్రతి ఒక్కరి ఖాతాలో వేస్తానన్న 15 లక్షలు ఏమై పోయినట్టు?
- అవన్నీ అదానీ ఖాతాకే చేరినయ్
- అందుకే ఆయన కుబేరుడైండు
- ఒక్కడు బాగుపడితే, బీజేపోళ్లు దేశమే బాగుపడ్డదంటున్నరు
- తన మీద దాడి దేశం మీదే దాడి అని అదానీ అంటున్నడు!
- మోదీ దేవుడని సంజయ్ అంటున్నడు? ఎందుకు దేవుడు?
- వంట గ్యాస్ ధర పెంచినందుకా, చేనేతపై పన్ను వేసినందుకా?
- మసీదులు కాదు, ప్రగతి కోసం పునాదులు తవ్వుదామా?
- జమ్మికుంట సభలో నిప్పులు చెరిగిన మంత్రి కేటీఆర్
- 4 ఏండ్లలో బండి, 14 నెలల్లో ఈటల హుజూరాబాద్‌కు ఏం చేసిండ్రు?కేటీఆర్ ధ్వజం



కరీంనగర్, (శుభ తెలంగాణ): మోదీ పాలనలో దేశానికి అరిష్టం పట్టిందని, పేదలను కొట్టి పెద్దలకు పెట్టడమే విధానంగా మారిందని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కే తారక రామారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, గంగుల కమలాకర్‌తో కలిసి కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. నగరంలో నిర్మించిన సర్క్యూట్ రెస్ట్‌హౌస్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్‌లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభలో బీజేపీ పాలనపై, ఆ పార్టీ నాయకులపై నిప్పులు చెరిగారు. దేశ ప్రజల ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులతో మోదీ ఏం

వివరాలు 2లో..

ఈటల, బండి ఇలాకాలో బీఆర్ఎస్ సభ దుమ్మురేపింది. జమ్మికుంట నడిబొడ్డున జనప్రభంజనం మధ్య నిలబడి రణగర్జన చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్. తెలంగాణ ఏర్పడ్డాక హుజూరాబాద్ నియోజకవర్గంలో తొలిసారి పర్యటించిన ఆయన.. ఒకవైపు అభివృద్ధి పనులను ప్రారంభిస్తూనే, మరోవైపు కేంద్రంలోని బీజేపీ సర్కారు విధానాలపై మాటల తూటాల్ని పేల్చారు. బీజేపీ రాష్ట్ర నేతలు చేస్తున్న దొల్ల ప్రచారాలనూ కేటీఆర్ చీల్చిచెండాడారు. బీజేపీ నేతలు మాయమాటలతో మళ్లీ మన ముందుకు వస్తారని, ఈ సారి మోసపోవద్దని హుజూరాబాద్ ప్రజలను హెచ్చరించారు. కేటీఆర్ మాటలకు అడుగడుగునా సభకు హాజరైన జనం ప్రతిస్పందించారు. గత తప్పిదమే మళ్లీ చేస్తరా? అని ఆయన ప్రశ్నించినప్పుడు..

# 6న రాష్ట్ర బడ్జెట్

## 3న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం




హైదరాబాద్(శుభ తెలంగాణ): 2023-24 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ముహూర్తం ఖరారైంది. ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు ఈ నెల 6న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్ర శాసనసభ, శాసనమండలి ఉభయసభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ఈ నెల 3న గవర్నర్ తమిళిసై ప్రసంగించనున్నారు. ఉభయసభలు శుక్రవారం మధ్యాహ్నం 12.10 గంటలకు అసెంబ్లీహాల్‌లో సమావేశం కానున్నట్టు గవర్నర్ తమిళిసై మంగళవారం నోటిఫికేషన్

వివరాలు 2లో..


## రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించడం సిగ్గుచేటు



హైదరాబాద్(శుభ తెలంగాణ): బీఆర్ఎస్ నేతలు రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించడం సిగ్గుచేటని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. సంచలనం కోసమే వారు రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించారని ఆరోపించారు. రాష్ట్రపతి రాజకీయ నాయకురాలు కాదన్న విషయం

వివరాలు 2లో..

## భారీగా ఐఏఎస్‌ల బదిలీ.. పలు జిల్లాలకు కొత్త కలెక్టర్లు..



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో భారీగా ఐఏఎస్ లను ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 15 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.మహిళా శిశుసంక్షేమ శాఖ కమిషనర్ గా భారతి హొళికేరిని నియమించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా సిక్తా పట్నాయక్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌గా రాహుల్ రాజ్, నిజామాబాద్ కలెక్టర్‌గా రాజీవ్ గాంధీ హనుమంతు, వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా నారాయణరెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్‌గా అమోయ్ కుమార్ (హైదరాబాద్ కలెక్టర్ గా అదనపు బాధ్యతలు), రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఎస్.హరీశ్,కుమురంభీం ఆసిఫాబాద్ కలెక్టర్‌గా యాస్మిన్ బాషా, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా జి.రవి, సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా ఎస్.వెంకటరావులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## గంపెడాశలు




- నేడు పార్లమెంటులో 2023-24 బడ్జెట్
- ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- ఎన్డీయే-2 సర్కారు చివరి, పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే
- ఆదాయ పన్నుభారం తగ్గింపుపై వేతనజీవుల ఆశలు
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, విద్య, ఆరోగ్య సంరక్షణ,
- ఉద్యోగాలు కల్పించే రంగాలపైనే కేంద్రం దృష్టి!

హైదరాబాద్(శుభ తెలంగాణ): పన్ను భారం తగ్గే అవకాశాలపై వేతనజీవుల ఆశలు ఓవైపు.. తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్న ద్రవ్యోల్బణం, ముంచుకొస్తున్న మాంద్యం ముప్పు మరోవైపు! ఈ పరస్పర విరుద్ధమైన పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం లోక్‌సభలో బడ్జెట్ 2023-24ను ప్రవేశపెట్టబోతున్నారు.

వివరాలు 2లో..

## ప్రపంచం చూపు మనవైపు

వారసత్వం, వికాసం.. 'అమృత కాలం' లక్ష్యాలివే
దేశంలో ఇప్పుడు నిర్ణయాత్మక ప్రభుత్వం
తిరుగులేని సైనిక శక్తిగా ఆవిర్భావం
విశ్వ సమస్యల పరిష్కారంలో మన ముద్ర
అవినీతిపై ఉక్కుపాదం: రాష్ట్రపతి ముర్ము
పార్లమెంటులో తొలిసారి ప్రసంగం



హైదరాబాద్(శుభ తెలంగాణ): వచ్చే పాతికే ళ్లలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మలిచేం దుకు భారత్ ఆవిర్భవించే దిశగా మోదీ ప్రభుత్వ ఆలోచనావిధానాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంటులో ఆవిష్కరించారు. దేశంలో ఇప్పుడు సుస్థిర, నిర్భీతి, నిర్ణయాత్మక ప్రభుత్వం ఉందన్నారు. వారసత్వం (విరాసత్), వికాసం అనేవే సర్కారు లక్ష్యాలుగా ప్రకటించారు. మంగళవారం పార్లమెంటు

వివరాలు 2లో..

## జూన్ 5 నుంచి గ్రూప్-1 మెయిన్



- మొదటి రోజే ఇంగ్లీష్ క్వాలిఫై ఎగ్జామ్
- ఆరు పేపర్లు.. 900 మార్కులు
- ఉదయం 10 నుంచి 1 గంట వరకు పరీక్ష

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ గ్రూప్-1 మెయిన్ పరీక్ష తేదీలను టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. జూన్ 5 నుంచి 12 వరకు ఏడు రోజులపాటు పరీక్షలు నిర్వహిం చనున్నట్టు వెల్లడించింది. జూన్ 11న ఆదివారం

వివరాలు 2లో..

## ఆశారాంకు మరోసారి జీవిత ఖైదు విధించిన కోర్టు



హైదరాబాద్(శుభ తెలంగాణ): మహిళపై అఘాయిత్యం కేసులో ఆధ్యాత్మిక గురువు ఆశారాం బాపూకి గాంధీనగర్ సెషన్స్ కోర్ట్ జీవిత ఖైదు విధించింది. దీంతో పాటు రూ.50 వేల జరిమానా విధించింది. 2001 నుంచి 2006 వరకు పలు సార్లు తనపై అఘాయిత్యానికి పాల్పడినట్లు సూరత్ కు చెందిన ఓ మహిళ 2013లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై దర్యాప్తు చేసిన పోలీసులు ఆశారాం బాపూతో పాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కేసుపై విచారణ

వివరాలు 2లో..

## భారత్ వృద్ధి కాస్త నెమ్మదించవచ్చు.. ఐఎంఎఫ్ అంచనా!



- ప్రపంచ ఆర్థిక పరిస్థితిపై జనవరి అప్ డేట్ రిలీజ్ చేసిన అంతర్జాతీయ ద్రవ్య నిధి
- 2023లో ప్రపంచ వృద్ధిలో 50 శాతం వాటా చైనా, భారత్ దేనని వెల్లడి
- ఇండియాలో ద్రవ్యోల్బణం తగ్గుతుందని రిపోర్ట్

వివరాలు 2లో..

## రాష్ట్రపతి ప్రసంగం బహిష్కరణ


- కేంద్రం వైఫల్యాలను ఎత్తిచూపేందుకే..
- దేశ సమస్యల ప్రస్తావనేది?
- ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఊసేలేదు
- పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలి
- ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాలి
- సభల్లో అన్ని అంశాలను లేవనెత్తుతాం
- బీఆర్ఎస్ పార్లమెంటరీ నేతలు కేకే, నామా
- బహిష్కరణకు ఆప్ ఎంపీల మద్దతు



హైదరాబాద్(శుభ తెలంగాణ): గత ఎనిమిదేండ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమీ లేదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు కే కేశవరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభలను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సభ్యులు బహిష్కరించారు. ఈ సందర్భంగా కేశవరావు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రపతి ప్రసంగంలో దేశంలోని ప్రధాన సమస్యలైన ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ప్రస్తావనే లేదని విమర్శించారు. దేశంలో ఆశ్రిత పక్షపాతం నడుస్తున్నదని,

వివరాలు 2లో..

## అపార్ట్ మెంట్‌లో మంటలు.. 14 మంది మృతి



హైదరాబాద్(శుభ తెలంగాణ): జార్ఖండ్ ధన్‌భాద్ లోని ఆశీర్వాద్ అపార్ట్ మెంట్ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమా దంలో 14 మంది సజీవ దహనం అయ్యారు. వీరిలో 10 మంది మహిళలు, ముగ్గురు పిల్లలు, ఓ వ్యక్తి ఉన్నారు. 13 అంతస్తుల అపార్ట్ మెంట్ లో

వివరాలు 2లో..

# రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించడం సిగ్గుచేటు

- మొదటి పేజి తరువాయి

వారు మర్చిపోయారని విమర్శించారు. ప్రెసిడెంట్ స్పీచ్ విన్న తర్వాత ఎవరూ కూడా బహిష్కరించాలనుకోరని అన్నారు. పార్లమెంటులో సహృద్భావ వాతావరణం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రధాని మోడీ ఎన్నోసార్లు చెప్పిన విషయాన్ని బండి గుర్తు చేశారు. రాష్ట్రంలో రాచరిక పాలన నడుస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. సీఎం కేసిఆర్ మహిళా ద్వేషి అని అందుకే ఫస్ట్ కేబినేట్ లో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని అన్నారు. కేసీఆర్ మహిళా గవర్నర్ ను అవమానిస్తున్నారన్న బండి.. హైకోర్టులో ఆమెపై కేసు ఎందుకు వేశారో తెలియక జనాలు నవ్వుతున్నారని అన్నారు. గవర్నర్ అంటే వారికి గౌరవం లేదని... వాస్తవాలు మాట్లాడితే గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# టాప్-10 కుబేరుల్లో చోటు కోల్పోయిన గౌతమ్ అదానీ

**హైదరాబాద్ :** అదానీ గ్రూప్ కు వ్యతిరేకంగా అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ అనే స్పెక్యులేటివ్ సంస్థ చేసిన ఆరోపణలు.. ప్రపంచ కుబేరుల్లో అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ స్థానానికి ఎసరు పెట్టింది. మొన్నటి వరకు ప్రపంచంలోనే మూడో అత్యంత సంపన్న వ్యక్తిగా కొనసాగిన గౌతమ్ అదానీ.. ఇప్పుడు టాప్-10లో చోటు కోల్పోయారు. 11వ స్థానానికి వచ్చేశారు. ఇదంతా రియల్ టైమ్ మార్కెట్ విలువ ఆధారంగా మారిపోయే స్థానాలు. ప్రపంచంలోనే నంబర్ 1 కుబేరుడి స్థానంలో ఉన్న ఎలాన్ మస్క్.. టెస్లా షేరు పతనంతో రెండో స్థానానికి దిగిపోయారు. మొదటి స్థానంలోకి బెర్నార్డ్ ఆర్నాల్ట్ వచ్చి చేరారు. అదే మాదిరి అదానీ గ్రూపు షేర్ల విలువల పతనంతో అదానీ స్థానం తగ్గిపోయింది. స్టాక్ మార్కెట్లలో ట్రేడవుతున్న ఆయా కంపెనీల షేర్ల ధరల ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా కుబేరుల స్థానాలు తారుమారవుతుంటాయి. ప్రస్తుతం అదానీ నెట్ వర్త్ 84.4 బిలియన్ డాలర్లు కాగా, ఆయన 11వ స్థానంలో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ 82.2 బిలియన్ డాలర్ల నెట్ వర్త్ తో 12వ స్థానంలో ఉన్నారు. మూడు ట్రేడింగ్ దినాల్లో అదానీ షేర్ల పతనం వల్ల గౌతమ్ అదానీ వ్యక్తిగత సంపద 34 బిలియన్ డాలర్లు తగ్గిపోయింది. అదానీ షేర్లలో, ఖాతాల్లో అవకతవకలు జరుగుతున్నాయంటూ అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ ఓ నివేదికను విడుదల చేసింది. తాము అదానీ షేర్ల డెరివేటివ్ లు, బాండ్ డెరివేటివ్స్ లో షార్ట్ పొజిషన్లు తీసుకున్నట్టు ప్రకటించింది. అంటే నివేదిక విడుదలకు ముందే అదానీ గ్రూపు షేర్లలో అమ్మకాలు చేసింది. షేర్ల ధరలు పడిపోతే హిండెన్ బర్గ్ కు లాభాలు వస్తాయి. నిజానికి హిండెన్ బర్గ్ అనుకున్నదే జరిగింది. ఆ సంస్థ చేసిన ఆరోపణలకు అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఇది హిండెన్ బర్గ్ కు మేలు చేయగా, అదానీ గ్రూప్ నకు, వాటాదారులకు నష్టం తెచ్చిపెట్టింది. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ ఖండించడం తెలిసిందే.

# భారత్ వృద్ధి కాస్త నెమ్మదించవచ్చు.. ఐఎంఎఫ్ అంచనా!

**హైదరాబాద్ :** వచ్చే ఆర్థిక సంవత్సరం (2023-24) లో భారత ఆర్థిక వృద్ధి కాస్త నెమ్మదించవచ్చని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం రేపు బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కీలక అంచనాలను వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక పరిస్థితికి సంబంధించిన జనవరి అప్ డేట్ ను మంగళవారం విడుదల చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 6.8 శాతంగా నమోదవుతుందని తెలిపింది. అదే వచ్చే ఆర్థిక సంవత్సరంలో మాత్రం 6.1కి పరిమితమవుతుందని చెప్పింది. ఇదే సమయంలో ప్రపంచ ఆర్థిక వృద్ధి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3.4 శాతంగా నమోదవుతుందని, వచ్చే ఆర్థిక సంవత్సరానికి 2.9 శాతానికి పడిపోతుందని వెల్లడించింది. అదే 2024లో పెరిగి.. 3.1 శాతానికి చేరుతుందని అంచనా వేసింది. "ఇండియా విషయంలో అక్టోబర్ ఔట్ లుక్ తో పోలిస్తే.. మా అంచనాలేమీ మారలేదు. అయితే బాహ్య పరిణామాల నేపథ్యంలో ఈ ఏడాది భారత వృద్ధి కాస్త నెమ్మదించవచ్చు" అని అని చీఫ్ ఎకనమిస్ట్, ఐఎంఎఫ్ రీసెర్చ్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ పియర్రీ ఒలీవియర్ గౌరించస్ అభిప్రాయపడ్డారు. 2023లో ప్రపంచ వృద్ధిలో 50 శాతం వాటా చైనా, భారత్ దేనని చెప్పారు. అమెరికా, యూరప్ ప్రాంతాలు కలిసి కేవలం 10 శాతం మాత్రమే ప్రపంచ ఆర్థిక వృద్ధికి దోహదపడతాయని వెల్లడించారు. 2023లో చైనా జీడీపీ 5.2 శాతానికి పెరుగుతుందని, 2024 లో మాత్రం 4.5 శాతానికి పడిపోతుందని అంచనా వేసింది. ఇక అమెరికా వృద్ధి 1.4 శాతానికి తగ్గిపోతుందని అంచనా వేసింది. భారత్ లో ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 5 శాతానికి తగ్గుతుందని, వచ్చే ఏడాది మరింత తగ్గి 4 శాతంగా నమోదవుతుందని వివరించింది.

# జూన్ 5 నుంచి గ్రూప్-1 మెయిన్

- మొదటి పేజి తరువాయి

పరీక్ష ఉండదు. పరీక్షలన్నీ హైదరాబాద్ (హెచ్ఎండీఏ పరిధిలో) కేంద్రంలో మాత్రమే నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ అనితా రామచంద్రన్ తెలిపారు. ఇంగ్లిష్ క్వాలిఫైయింగ్ పరీక్షతోపాటు మరో ఆరు పేపర్లు ఉంటాయి. ప్రతి పేపర్‌కు 150 మార్కుల చొప్పున మొత్తం 900 మార్కులకు పరీక్ష నిర్వహించనున్నారు. ఇంగ్లిష్ 150 మార్కులకు ఉన్నప్పటికీ, అందులో క్వాలిఫై అయితే సరిపోతుంది. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని అనితా రామచంద్రన్ తెలిపారు. ప్రతి పేపర్‌కు 3 గంటల వ్యవధి ఉంటుందని పేర్కొన్నారు.

**మూడు భాషల్లో పరీక్ష**

గ్రూప్-1 మెయిన్ పరీక్షను ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ భాషల్లో నిర్వహించనున్నారు. ప్రధాన పరీక్షలో జనరల్ ఇంగ్లిష్ మినహా మిగిలిన 6 పేపర్లను మెరిట్ బేసిస్ మీద తీసుకుంటారు. జనరల్ ఇంగ్లిష్ కేవలం అర్హత పరీక్ష మాత్రమే. ఇంగ్లిష్ పేపర్ మార్కులు మెయిన్ పరీక్ష మార్కుల్లో లెక్కించబడవు. తొలుత ఇంగ్లిష్ పేపర్ మూల్యాంకనం చేస్తారు. అందులో అర్హత మార్కులు సాధించకపోతే.. మిగిలిన పేపర్లు వాల్యుయేషన్ చేయరు. అభ్యర్థులు పరీక్ష కోసం ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ ఏదో ఒక భాషను ఎంచుకోవాల్సి ఉంటుంది. పేపర్‌లో కొంత భాగాన్ని ఇంగ్లిష్‌లో, కొంత భాగాన్ని తెలుగు లేదా ఉర్దూలో రాయడానికి అనుమతి లేదని, ఒకవేళ అలా ఎవరైనా రాస్తే వారిని అనర్హులుగా పరిగణిస్తామని అనితా రామచంద్రన్ తెలిపారు. ఏదైనా ఒక్క పేపర్‌కు హాజరు కాకపోయినా వారి ఇతర పేపర్లను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.

# అపార్ట్ మెంట్‌లో మంటలు..14 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఫస్ట్ రెండో అంతస్తులో మొదలైన మంటలు ఆ తర్వాత మిగతా అంతస్తులకు వ్యాపించాయి. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పుతున్నారు. ఈ అపార్ట్ మెంట్ లో 400 మందికి పైగా ఉంటున్నారని తెలుస్తోంది. ఘటనా స్థలంలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని ధన్ బాద్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

# ఆశారాంకు మరోసారి జీవిత ఖైదు విధించిన కోర్టు

- మొదటి పేజి తరువాయి

చేపట్టిన గాంధీ నగర్ సెషన్స్ కోర్ట్.. సరైన సాక్ష్యాలు లేనందున ఆశారం బాపూ భార్యతో పాటు మిగతా వారిని సోమవారం నిర్దోషులుగా ప్రకటించింది. ఆశారం బాపూని దోషిగా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో ఇవాళ జీవిత ఖైదు విధించింది. ఇప్పటికే ఆశారం బాపూ ఓ మైనర్ బాలికపై అఘాయిత్యం కేసులో దోషిగా తేలారు. ఈ కేసులోను ఆయన జీవిత ఖైదు అనుభవిస్తున్నారు.

# మోదీ పాలనలో బాగుపడ్డది అదానీయే

0- మొదటి పేజి తరువాయి

చేశారని, బయటినుంచి తెస్తున్న అప్పులతో దేశానికి ఏం ఒరగబెట్టారని ప్రశ్నించారు. బీజేపీ పాలనలో దేశంలో ఒక్క అదానీ మాత్రమే బాగుపడ్డాడని స్పష్టం చేశారు. ఈటల సానుభూతి మాటలకు మోసపోవద్దని హుజూరాబాద్ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

**ఎన్నో చెప్పాడు.. ఏమైనా చేశాడా?**

గత హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నో హామీలు ఇచ్చాడని, అందులో ఏమైనా చేశాడా? అని కేటీఆర్ ప్రశ్నించారు. హుజూరాబాద్‌లో నిధుల వరద పారిస్తామని, డబుల్ ఇంజిన్‌తో అభివృద్ధి చేస్తామని చెప్పిన ఆయన 14 నెలల్లో దమ్మిడీ పైసా అయినా తెచ్చి అభివృద్ధి చేశారా? అని నిలదీశారు. శుష్కప్రియాలు, శూన్యహస్తాలు అన్నట్టుగా ఈటల మాటలు కోటలు దాటినా.. చేతలు మాత్రం గడప దాటలేదని ధ్వజమెత్తారు. హుజూరాబాద్ గడ్డ మీద మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయమన్న విశ్వాసం ఈ బహిరంగ సభను చూసిన తర్వాత తెలిసి వచ్చిందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

**ఎవరి పాలన అరిష్టం రాజేంద్రా?**

ఈటల రాజేందర్ నెలరోజుల కింద మాట్లాడిన మాటలు తనకు చాలా బాధ కలిగించాయని మంత్రి కేటీఆర్ చెప్పారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రానికి అరిష్టం పట్టిందంటూ విజ్ఞత లేకుండా మాట్లాడారని అన్నారు. ఈటల రాజేందర్ అనే వ్యక్తి ఉన్నడని హుజూరాబాద్‌కు పరిచయం చేసింది తండ్రి లాంటి కేసీఆర్ కాదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. '2004లో 33 మంది పోటీ పడితే, రాజకీయ అనుభవం లేకపోయినా రాజేందర్‌కు కేసీఆర్ టికెట్ ఇచ్చిండు. కానీ, ఈ రోజు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దినట్టు తండ్రిలాంటి కేసీఆర్‌ను పట్టుకొని ఆయన పాలన అరిష్టం అని అనవచ్చునా? రాజకీయంగా దారులు వేరుగావొచ్చు. కానీ రాజకీయ జన్మనిచ్చిన పార్టీని, తండ్రిలాంటి కేసీఆర్‌ను పట్టుకొని నియ్యత్ లేకుండా మాట్లాడుతున్నడు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఎవరి పాలన అరిష్టం ఈ దేశానికి? ఈటల రాజేందర్ పార్టీ బీజేపీ 2014లో ఎన్ని మాటలు చెప్పింది? ప్రజలు జన్‌ధన్ ఖాతాలు తెరిస్తే, ధనాధన్ 15 లక్షలు ఆ ఖాతాలలో వేస్తానని మోదీ చెప్పిండు? ఏమైనయ్ ఆ 15 లక్షలు? ఎవరికి పోయినయ్? అవన్నీ ఒక్కడి ఖాతాలనే పడ్డయ్. వాడు ప్రపంచంలోనే కుబేరుడై కూసున్నడు. మందిసొమ్ము తిని అదానీ అనేటోడు ఒక్కడే బాగుపడ్డడు. మోదీ మస్తు మాటలు చెప్పిండు. 2022 కల్లా ఇండ్లు లేని పేదోళ్లందరికీ ఇండ్లు ఇస్తానన్నడు. రైతుల ఆదాయం డబుల్ చేస్తానన్నడు. ఇంటింటికి నల్లాపెట్టి నీళ్లిస్తా అన్నడు. కరెంటు లేని ఊరుండదన్నడు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలిస్తానని కూడా చెప్పిండు. అమెరికావాళ్లే వచ్చి వీసాల కోసం క్యూ కట్టేలా 2022కల్లా భారతదేశాన్ని భూతల స్వర్గం చేస్తానన్నడు. 2022 అయిపోయి 2023కు వచ్చినం. జరిగినయా ఏమైనా?' అని కేటీఆర్ ప్రశ్నించారు.

**ఎవరికి దేవుడు మోదీ?**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌పై మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎంపీ సీటు ఇప్పించినందుకు ఆయనకు మోదీ దేవుడు కావచ్చు గానీ, ప్రజలకు ఆయన ఏం చేశాడని ప్రశ్నించారు. 'గ్యాస్ ధరలు రూ.400 నుంచి రూ.1,200 పెంచినందుకు మధ్యతరగతి మహిళలకు దేవుడా? ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇప్పిస్తానని ఈ దేశ యువతను మోసం చేసినందుకు దేవుడా? పప్పులు, ఉప్పులు, నూనె, చింతపండు ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచినందుకు దేవుడా? 2014లో మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు లీటర్ పెట్రోల్ ధర రూ.70, ముడి చమురు ధర బ్యారల్‌కు 90 డాలర్లు. ముడి చమురు ధర ఇప్పుడు కూడా 90 డాలర్లు మాత్రమే ఉన్నా పెట్రోల్ ధర రూ.119కి పెంచినందుకు మోదీ దేవుడా? అడ్డగోలుగా సెస్సులు వేసి దేశ ప్రజల నుంచి బలవంతంగా రూ.30 లక్షల కోట్ల పన్నులు పిండినందుకు ఆయన దేవుడా? కాకులను కొట్టి గద్దలకు వేసినట్లు.. పేదలను దోచి పెద్దలకు పెడుతున్న మోదీ ఎవరికి దేవుడు? అని కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

**అందరికంటే ఎక్కువ అప్పు చేసింది మోదీనే..**

దేశంలో 1952 నుంచి 2014 వరకు 14 మంది ప్రధానులు రూ.56 లక్షల కోట్లు అప్పు చేస్తే.. 2014 నుంచి ఇప్పటి వరకు ప్రధానిగా మోదీ రూ.100 లక్షల కోట్లు అప్పు చేశాడని కేటీఆర్ మండిపడ్డారు. దేశ ప్రజల మీద బలవంతంగా వేసిన రూ.36 లక్షల కోట్ల పన్నులు, తీసుకువచ్చిన రూ.100 లక్షల కోట్ల అప్పులు ఎటు పోయాయని, ఏమయ్యాయని మంత్రి కేటీఆర్ నిలదీశారు. 'జాతీయ రహదారులు వేస్తున్నామని, ఎయిర్ పోర్టులు కడుతున్నామని బండి సంజయ్ చెబుతున్నాడు. మరి జాతీయ రహదారులపై టోల్ ట్యాక్స్ ఎందుకు వసూలు చేస్తున్నారు? రాష్ట్ర ప్రభుత్వాలు భూములు ఇస్తే.. ప్రైవేట్ కంపెనీలు ఎయిర్‌పోర్టులు నిర్మిస్తున్నాయి. కేవలం అనుమతులు ఇచ్చి విమానాశ్రయాలను మేమే కడుతున్నామని బీజేపీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారు' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

**ప్రగతి పునాదులు తవ్వుదాం..**

'బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు తెల్లారిలేస్తే చిల్లరమాటలు మాట్లాడుతున్నడు. మసీదులు తవ్వుదాం అంటడు. ఇందుకా ఆయనను ఎంపీని చేసింది? హుజూరాబాద్‌లో కాలువల కోసం పునాదులు తవ్వుదాం. దమ్ముంటే దా! హుజూరాబాద్‌లో కొత్త పరిశ్రమలు పెట్టేందుకు పునాదులు తవ్వుదాం. దమ్ముంటే దా! మోదీని ఒప్పించి నాలుగు పైసలు తీసుకొనిరా! అవేవీ శాతగాదు. గట్టిగా మాట్లాడితే మ్మెమ్మెమ్మె..బ్బెబ్బెబ్బె.. హిందూ-ముస్లిం, హిందుస్థాన్-పాకిస్థాన్.. ఇవితప్ప ఏం శాతగాదు. నాలుగున్నరేండ్లలో బండి సంజయ్ ఎంపీగా, ఈ 14 నెలల్లో ఈటల రాజేందర్ ఎమ్మెల్యేగా ఒక్క పైసా పనైనా హుజూరాబాద్‌కు చేసిండ్రా? శాతనైతే హుజూరాబాద్‌కు ఓ కేంద్రీయ విద్యాలయం తీసుకునిరావాలె.

# రాష్ట్రపతి ప్రసంగం బహిష్కరణ

- మొదటి పేజి తరువాయి

ప్రజల సొమ్మును బడా వ్యాపారవేత్తలకు కట్టబెట్టేవిధంగా పాలిస్తున్నారని మండిపడ్డారు. ఇందుకోసం ప్రభుత్వం మెచ్చిన బిజినెస్ మాగ్నెట్ గౌతమ్ అదానీ పేరుతో అదానీ చట్టం తీసుకొస్తే సరిపోతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పట్ల తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని కేకే స్పష్టం చేశారు. కేవలం నరేంద్రమోదీ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎత్తిచూపడానికే తాము రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిషరించాల్సి వచ్చిందని పేరొన్నారు. బీఆర్ఎస్‌కు చెందిన 16 మంది, ఆప్‌కు చెందిన 10 మంది ఎంపీలు రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించి నిరసన తెలిపారు.

**తెలంగాణ పథకాలను కాపీ కొట్టి, డాంబికాలు : నామా నాగేశ్వర్‌రావు**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పథకాలను కాపీ కొట్టి, డాంబికాలు పలుకుతున్నదని లోక్‌సభలో బీఆర్ఎస్ పక్ష నేత నామానాగేశ్వర్‌రావు అన్నారు. రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ అభివృద్ధి గురించి కానీ, రైతుల ప్రయోజనాలు గురించి కానీ ఎకడా ప్రస్తావించలేదని మండిపడ్డారు. దేశం గర్వించే విధంగా తెలంగాణలో అభివృద్ధి పథకాలు అమలు అవుతున్నాయని చెప్పారు. కేంద్రం ఏ ఒక పథకానికి పైసా ఇవ్వకపోయినా తమ నాయకుడు కేసీఆర్ రాష్ట్ర నిధులు వెచ్చించి, అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అఖిలపక్ష సమావేశంలో బీఆర్ఎస్ తరఫున తాము లేవనెత్తిన ఏ ఒక అంశాన్ని రాష్ట్రపతి ప్రసంగంలో ప్రస్తావించకపోవడం కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ, నిరంకుశ వైఖరికి నిదర్శనమని ధ్వజమెత్తారు. తాము లేవనెత్తిన రిజర్వేషన్ బిల్లుల గురించి కూడా ఎకడా లేదన్నారు. 'అంబేదర్ గురించి మాట్లాడారు.. కానీ మేము నూతన పార్లమెంట్ భవనానికి అంబేదర్ పేరు పెట్టాలని కోరాం. ఆ సంగతేం చేశారు' అని ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీకి బీఆర్ అంబేదర్ పేరు పెట్టారు, అలాగే పార్లమెంట్ నూతన భవనానికి కూడా ఆ మహానాయకుడి పేరు పెట్టి, కేంద్రం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన ప్రతి పంటకు ఇచ్చే కనీస మద్దతు ధరకు చట్ట బద్ధత కల్పించాలని, వ్యవసాయ చట్టాలపై నిరసన సందర్భంగా రైతులపై పెట్టిన అన్ని రకాల కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 'ఇంటింటికి తాగు నీరిచ్చామంటున్నారు.. ఎకడ.. ఎవరు, ఎప్పుడు ఇచ్చారో ప్రజలకు తెలియంది కాదు' అన్నారు. తెలంగాణలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగు నీరందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దకుతుందని నామా స్పష్టంచేశారు. దేశవ్యాప్తంగా రైతుబంధు అమలు చేయాలని కోరినా రాష్ట్రపతి ప్రసంగంలో ఎకడా ప్రస్తావించలేదని చెప్పారు. తెలంగాణకు ఒక మెడికల్ కాలేజీ ఇవ్వకపోయినా కేసీఆర్ రాష్ట్ర నిధులతో జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి, విద్య, వైద్య రంగాన్ని దేశంలోనే అగ్రగామిగా చేశారని చెప్పారు. విభజన హామీలు తుంగలో తొకారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణకు సంబంధించిన అన్ని అంశాలను లేవనెత్తి, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను పెద్ద ఎత్తున ఎండగడతామని నామా స్పష్టం చేశారు.

# గంపెడాశలు

- మొదటి పేజి తరువాయి

2019లో వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన మోదీ సర్కారు పెట్టబోతున్న ఆఖరు బడ్జెట్ ఇదే! వచ్చే ఏడాది ఎన్నికల సంవత్సరం. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టి ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో.. ఈసారి పన్నుమోత నుంచి కొంతైనా ఉపశమనం దొరుకుతుందని సామాన్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆదాయపన్ను పరిమితి పెంపు, కొన్నిరకాల వస్తు, సేవల పన్ను శాతాల తగ్గింపు వంటివాటిని నిర్మల ప్రకటిస్తారని, తమకు ఊరట కలిగిస్తారని బీజేపీకి అత్యంత కీలకమైన ఓటుబ్యాంకుగా ఉన్న మధ్య, ఎగువ మధ్యతరగతి ప్రజలు ఎదురుచూస్తున్నారు. అలాగే, గ్రామీణ ఉపాధి హామీ పథకం తదితర పథకాల ద్వారా చేసే వ్యయాన్ని పెంచాలని పేదలు కోరుకుంటున్నారు. వారి ఆశలు, ఆకాంక్షలకు ప్రాధాన్యం ఇస్తూనే.. ఆర్థిక క్రమశిక్షణ కట్టుతప్పని విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం నిర్మలా సీతారామన్‌కు కత్తి మీద సామేనని చెప్పొచ్చు. ఈసారి బడ్జెట్‌కు మరో ప్రత్యేకత కూడా ఉంది.

ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా మహమ్మారి శాంతించాక.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన భౌగోళిక రాజకీయ పరిణామాల నడుమ పెడుతున్న తొలి బడ్జెట్ ఇది. ఈసారి బడ్జెట్‌లో ఆరోగ్య సంరక్షణ, విద్య, గ్రామీణ ఆర్థికవ్యవస్థపైన, ఉద్యోగాలు ఎక్కువగా కల్పించే రంగాలపైన, మరీ ముఖ్యంగా చిన్నవ్యాపారాలపైన కేంద్రం ఎక్కువగా దృష్టి సారించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగే.. గత అనుభవాల ఆధారంగా చూస్తే, చాలామంది ప్రజలు ఆశిస్తున్నట్టు మోదీ సర్కారు ఈసారి బడ్జెట్‌లో ప్రజాకర్షక నిర్ణయాలేవీ ప్రకటించకపోవచ్చని వారు అంచనా వేస్తున్నారు. మధ్యతరగతి ప్రజలపై ఒత్తిడుల గురించి తనకు తెలుసని నిర్మలా సీతారామన్ ఇటీవలే వ్యాఖ్యానించినందున పన్ను చెల్లింపుదారులకు కాస్తంతైనా ప్రయోజనం చేకూర్చే నిర్ణయాలు ఆమె తీసుకోవచ్చని మరికొందరు ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు.

**ఉద్యోగాల కల్పన భారం..**

భారతదేశంలో నిరుద్యోగ రేటు 2022 డిసెంబరులో 16 నెలల గరిష్ఠానికి (8.3%) చేరింది. ఇది ప్రభుత్వానికి సవాల్‌గా మారిందని.. కాబట్టి ఈసారి బడ్జెట్‌లో మోదీ సర్కారు గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపు పెంచే అవకాశం ఉందని డీబీఎస్ గ్రూపు ఆర్థికవేత్త రాధికారావు అభిప్రాయపడ్డారు. అలాగే పంట బీమా, గ్రామీణ రహదారులు, తక్కువ వ్యయంలో గృహనిర్మాణం వంటివాటిపైనా దృష్టిసారించే అవకాశం ఉందని పేర్కొన్నారు. 2022-23లో 3.8 కోట్ల ఇళ్లకు కుళాయిల ద్వారా తాగునీటి కల్పనకు బడ్జెట్‌లో రూ.600 కోట్లు ప్రతిపాదించారు. కానీ, వాస్తవంలో 1.7 కోట్ల ఇళ్లకే కుళాయి నీరు అందుబాటులోకి వచ్చింది.

# ప్రపంచం చూపు మనవైపు

- మొదటి పేజి తరువాయి

బడ్జెట్ సమావేశాల ప్రారంభ దినాన ఉభయసభలనుద్దేశించి తొలిసారి ఆమె ప్రసంగించారు. గత తొమ్మిదేళ్లలో మోదీ ప్రభుత్వ విజయాలను, జరిగిన అభివృద్ధిని విశదీకరించారు. 2047నాటికి స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో వచ్చే పాతికేళ్లను 'అమృతకాలం'గా పేర్కొంటూ కేంద్రం పలు పథకాలు, కార్యక్రమాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. వాటిని ప్రస్తావిస్తూ.. ఈ అమృతకాలంలో నవభారత నిర్మాణానికి ప్రజలంతా తమ వంతు విధి నిర్వర్తించాలని రాష్ట్రపతి పిలుపిచ్చారు. భారత్ తిరుగులేని సైనిక శక్తిగా రూపొందుతోందని తెలిపారు. పాకిస్థాన్, చైనాల పేరెత్తకుండా.. నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) నుంచి వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) దాకా ఎవరు దుస్సాహసాలకు దిగినా గుణపాఠం నేర్పుతున్నామని స్పష్టం చేశారు. 2047నాటికి స్వావలంబన దేశంగా నిలవాలన్నారు. అప్పటికి పేదరికం అనేదే ఉండకూడదని.. మధ్యతరగతి మరింత వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గంటకుపైగా సాగిన ప్రసంగంలో ప్రభుత్వ సాంస్కృతిక, ప్రగతిశీలక, పేదల అనుకూల ఎజెండాను విశదీకరించారు. రాష్ట్రపతి ప్రసంగం ఆమె మాటల్లోనే క్లుప్తంగా..

**విధాన పక్షవాతం లేదు..**

గతంలో ఉన్న 'విధానపరమైన పక్షవాతం' ఇప్పుడు లేదు. సత్వర అభివృద్ధి, దూరదృష్టి నిర్ణయాలు తీసుకునే దేశంగా భారత్‌కు ఇప్పుడు గుర్తింపు లభిస్తోంది. ప్రపంచంలోనే ఐదో అతి శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించింది. భారత్ పట్ల ప్రపంచం కూడా తన దృక్కోణం మార్చుకుంది. గతంలో మన సమస్యల పరిష్కారానికి ఇతరులపై ఆధారపడేవాళ్లం. కానీ ఇప్పుడు ప్రపంచ సమస్యల పరిష్కారానికి మనం కృషిచేస్తున్నాం. మనదైన ముద్ర వేస్తున్నాం. మేకిన్ ఇండియా కారణంగా రక్షణ ఎగుమతులు ఆరు రెట్లు పెరిగాయి.

**ప్రపంచం చూపు మనవైపు..**

ఉగ్రవాదం భారత కఠిన, దృఢవైఖరిని ప్రపంచం ప్రశంసిస్తోంది. భిన్న ధ్రువాలుగా చీలిపోయిన ప్రపంచాన్ని అనుసంధానించే దేశంగా ఆవిర్భవించింది. జి-20 కూటమి సారథ్యం, షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో)కు అధ్యక్షత, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతిసుస్థిరతల దిశగా భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌లతో కూడిన క్వాడ్‌లో కీలక భూమిక.. మన ప్రాధాన్యాన్ని చాటుతున్నాయి. ఆర్థిక మాంద్యం, కరోనా, ఉక్రెయిన్ సంక్షోభాల నడుమ ప్రపంచవ్యాప్తంగా వస్తు సరఫరాలు సజావుగా సాగే క్రమంలో విశ్వసనీయ దేశంగా నిలిచింది అని ముర్ము తన ప్రసంగంలో వివరించారు.

# 6న రాష్ట్ర బడ్జెట్

- మొదటి పేజి తరువాయి

విడుదల చేశారు. గవర్నర్ ప్రసంగం అనంతరం బీఏసీ సమావేశం నిర్వహిస్తారు. అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలి? గవర్నర్ ప్రసంగం, బడ్జెట్, పద్దులపై చర్చ ఏ రోజున చేపట్టాలనే అంశాలపై బీఏసీలో నిర్ణయిస్తారు. బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన ఏర్పాట్లను శాసనసభ కార్యదర్శి డాక్టర్ వీ నర్సింహాచార్యులు మంగళవారం పరిశీలించారు. అసెంబ్లీ సమావేశాల ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులతో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి బుధవారం సమీక్షంచనున్నారు. శాసనసభా సమావేశాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తారు. బడ్జెట్ ప్రసంగం, ప్రతులు, పద్దులపై చర్చ, సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తదితర అంశాలపైఅధికారుల తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షిస్తారు.

# విపక్ష సభ్యులకు సమయం ఇస్తాం

శాసన మండలిలో విపక్ష సభ్యులకు సభలో మాట్లాడటానికి తగిన సమయం ఇస్తామని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ శాసన మండలిలోని తన చాంబర్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌కు జాతీయ స్థాయిలో ఆదరణ ఉంటుందని, కొన్ని రాష్ట్రాల్లో రాజకీయ శూన్యత ఉన్నదని చెప్పారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారినా పార్టీ సింబల్, నాయకుడు మారలేదు కాబట్టి ఎలాంటి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. తెలంగాణ లో జరుగుతున్న కార్యక్రమాలు తమకు కావాలని ఇతర రాష్ట్రాల ప్రజలు భావిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, గవర్నర్ మధ్య వివాదం సర్దుకుంటుందని ముందే చెప్పానని, తమిళనాడు తరహాలో తెలంగాణలో గవర్నర్ ప్రసంగం ఉండదని అనుకుంటున్నానని, కేంద్రం చెప్పినట్టు రాష్ట్రాల గవర్నర్లు వ్యవహరిస్తున్నారని సుఖేందర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. గవర్నర్, ప్రభుత్వం, అసెంబ్లీ ఒకదానికొకటి లింక్ అయి ఉంటాయని చెప్పారు. తెలంగాణలో రాహుల్ పాదయాత్ర ప్రభావం ఉండదని, కర్ణాటకలో ఉంటే ఉండొచ్చని అన్నారు. దేశవ్యాప్తంగా చట్ట సభలు నడిచే సమయం తగ్గుతున్నదని పేర్కొన్నారు. తన కుమారుడికి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఉందని, పోటీ చేయాలా? వద్దా? అనేది పార్టీ నిర్ణయిస్తుందని చెప్పారు. నల్లగొండలో ఈ సారి బీఆర్ఎస్‌కు మంచి స్థానాలు వస్తాయని అన్నారు. తనకు మంత్రి జగదీశ్‌రెడ్డికి ఎలాంటి విభేదాలు లేవని, తాను ఎవరితో పంచాయితీ పెట్టుకోనని, తాను ఎవరి వ్యవహారాల్లో తలదూర్చనని స్పష్టం చేశారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
1 ఫిబ్రవరి 2023
www.subhatelangana.in


## పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి



**అబ్దుల్లాపూర్మెట్** : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునుగనూరు 15వ వార్డులో అనారోగ్యంతో బాధపడుతున్న ఎస్. వెంకటేష్ తండ్రి బాబు కు ముఖ్యమంత్రి సహాయనిధి కింద 1,25,000/- రూపాయల ఎల్.ఓ.సి ని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మంగళవారం రోజున ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నక్క స్రవంతి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నక్క రాధిక శ్రీనివాస్ గౌడ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి,15వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దోమలపల్లి శివకుమార్,నాయకులు వెంకటేష్, శ్రీరామ్ రెడ్డి, యాదగిరి గౌడ్, నవీన్, డి ప్రవీణ్, శంకర్ నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

## కన్నెకంటి కుసుమ గారి దశ దిన కర్మలకు హాజరై పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన చీమల వెంకటేశ్వర్లు



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోత్తపేట గ్రామం లో మంగళవారం కన్నెకంటి కుసుమ గారి దశ దిన కర్మలకు హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు వారితో పాటు ఇల్లందు బి. బ్లాక్ అధ్యక్షులు తాడెం సామ్రాట్,ఇల్లందు మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు,మండల ప్రచార కార్యదర్శి ఏంపిటిసి మోహన్ జీ బానోత్,బయ్యారం గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రపురం ఏంపిటిసి భుక్యా లక్ష్మి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సంపత్, గార్ల యూత్ ప్రెసిడెంట్ %+%. శ్రీను,మండల సోషల్ మిడియా కో ఆర్డినేటర్ కొల్లిపాక రవి,బోమ్మకంటి రాంబాబు,గంగావత్ రవి నాయక్ ,భుక్యా క్రిష్ణ,మాతంగి ఉపేందర్,రాముర్తి,కరంపుడి. రాజు,మాడే బాబు, వెంకన్న, రఘు, గొగ్గెల పాపారావు,కాయం,రమేష్, నవీన్, తదితరులు ఉన్నారు

## తల్లిదండ్రులను కోల్పోయిన పసిపాపకి సహాయం

- ప్రాణ దాతలు ఫౌండేషన్ఏ200 గ్రూప్



**ఎల్బీనగర్ :** శాలిగౌరరం మండలం అడ్లూర్ గ్రామానికి చెందిన కడారి మధు,ప్రవళిక లకు వివాహం అయి రెండు సంవత్సరాలకు పాపకి జన్మనిచ్చి తల్లి మరణించింది,గత నెల రోజుల క్రితం తండ్రి మరణించాడు, అనాధ అయిన 18 నెలల పసిపాపకి అండగా నిలబడడం కోసం ముందుకు వచ్చిన ప్రాణ దాతలు ఫౌండేషన్ఏ200 గ్రూప్ సభ్యులు ప్రతి నెల మాదిరిగా జనవరి నెలకి సంబంధించి తమ వంతుగా పంపగా వచ్చిన పైసలు, అలాగే వాట్సప్ స్టేటస్ పెట్టగా జమ అయిన మొత్తం పైసలు 10500/- రూపాయలు సోమవారం రోజున వారి స్వగ్రామానికి వెళ్లి పాపతో మాట్లాడి బరోసాని కల్పించి అండగా ఉంటాం అని దైర్యన్ని అందించడం జరిగింది. కావునా పాప కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమములో వ్యవస్థాపకులు మేరుగుమల్ల రాజ్,శ్రీను, అలిజాల నాగరాజ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## V5 న్యూస్ ఛానల్ క్యాలెండర్ను ఆవిష్కరించిన

ఎల్బీనగర్ డిసిపి బత్తిని సాయి శ్రీ



**ఎల్బీనగర్** : V5 న్యూస్ ఛానల్ రూపొందించిన 2023 నూతన క్యాలెండర్ ను మంగళవారం రోజున ఎల్బీనగర్ డిసిపి కార్యక్రమంలో డిసిపి బత్తిని సాయి శ్రీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా V5 ఛానల్ పనిచేయాలన్నారు. V5 ఛానల్ యజమాన్యాని, సిబ్బందిని అభినందించారు.

## "షీ" షటిల్ బస్సు ను ప్రారంభించిన సిపి స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్





ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ ప్రాంగణం నుండి షీ షటిల్ను సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్ జెండా ఊపి, పోలీసు శాఖలోని ఇతర సీనియర్ అధికారులు - అవినాష్ మొహంతి, జాయింట్ పోలీస్ కమిషనర్, నారాయణ నాయక్ మరియు కృష్ణ ఏదులతో కలిసి ప్రారంభించారు. , సెక్రటరీ జనరల్, ఎస్ సి ఎస్ సి మరియు ఇతర ఎస్ సి ఎస్ సి ఈ సి సభ్యులు. ఈ బస్సుకు డి ఎస్ ఎం వారి సి ఎస్ ఆర్ ఫండ్ల నుండి మద్దతు ఇస్తుంది మరియు డి ఎస్ ఎం నీ దాని నాయకత్వ బృందం, మనోజ్ కల్రా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ - జి బి ఎస్ మరియు ఎం ఎస్ అమూల్ చల్లగొండ, డైరెక్టర్, పర్చేజింగ్ షేర్డ్ సర్వీసెస్ ద్వారా ప్రాతినిధ్యం వహించారు. ఈ బస్సు లింగంపల్లి ఎం ఎం టి ఎస్ స్టేషన్ నుండి విప్రో సర్కిల్ వరకు నడుస్తుంది. ఈ బస్సు లింగంపల్లి ఎం ఎం టి ఎస్ నుండి విప్రో సర్కిల్కు చివరి మైలు కనెక్టివిటీని అందిస్తుంది, ఈ మార్గంలో అనేక ఐటి ఐటిఈఎస్ కంపెనీలు ఐటి పార్క్లను కవర్ చేస్తుంది. మహిళా ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎస్ సి ఎస్ సి ప్రారంభించిన 14వ షీ షటిల్ ఇది.

## 9 కేజీల గంజాయితో పాటు కారు నిందితుడు జాదవి ఉపేందర్ అరెస్టు

సూర్యాపేట డిఎస్పి నాగభూషణ్ మరియు సిఐ రాజశేఖర్





సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లోని వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక కారును ఆపి దానిని తనిఖీ చేయుచుండగా అట్టి కార్ డ్రైవరు జాదవి ఉపేందర్ పారిపోవుటకు ప్రయత్నించగా అతనిని పట్టుకొని విచారించగా కారులోని తొమ్మిది కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## ఎల్టా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల నియామకం

- జిల్లా కార్యదర్శులగా
- షేక్ దస్తగిరి , జిఎం.ప్రభాకర్ రావు ల నియామకం





**భద్రాద్రి కొత్తగూడెం:** ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటి ని ఎన్నుకున్నారు. ఎల్టా కమిటి అధ్యక్షులుగా షేక్ దస్తగిరి, (జిహెచ్ఎస్ బాబు క్యాంప్) మరియు ప్రధాన కార్యదర్శిగా జి.ఎం. ప్రభాకర్ రావు (హెడ్ మాస్టర్ సింగరేణి ఉన్నత పాఠశాల కొత్తగూడెం ) లను ఎన్నిక చేసినట్లు ఎల్టా రాష్ట్ర అధ్యక్షుడు టి.వెంకటేశ్వర రావు ప్రకటించారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులు గా తభితా సంధ్యారాణి , (జి హెచ్ఎస్ చుంచుపల్లీ) రవిప్రతాప్ (జడ్పిఎస్ఎస్ ఆనంద ఖని) లతో పాటు గా ఉపాధ్యక్షులుగా రాంకుమార్ (జడ్పిఎస్ఎస్ అన్నపురెడ్డి పల్లి), ఫణి శ్రీ (జిహెచ్ఎస్ బూర్గంపాడు), శైలజ (జడ్పిఎస్ఎస్ సులా నగర్), షేక్ మీరా హుస్సేన్ ( జడ్పిఎస్ఎస్ మణుగూరు)లాతో పాటు కోశాధికారులు గా షేక్ జహంగీర్ షరీఫ్ (జడ్పిఎస్ఎస్ గరీబ్ పేట), వారణాసి వెంకటేశ్వర రావు (జడ్పిఎస్ఎస్ పోకల గూడెం) మరియు మీడియా కార్యదర్శులు గా బాలు (ఎహెచ్ఎస్ గంగారాం), సత్యనారాయణ (జడ్పిఎస్ఎస్ పాల్వంచ) లను మరియు సంయుక్త కార్యదర్శు లు గా రవి, వాణి, తావుర్య, జానకీ దేవీ లను, రాష్ట్ర కౌన్సిలర్ లు గా సుధారాణి, కైసరి బేగం, వెంకన్న, సైదులు లను ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈ నూతన కమిటి లను జిల్లా విద్యాశాఖాదికారి ఎన్ఎస్ఎస్. ప్రసాద్ మరియు ఏయంఓ నాగరాజ శేఖర్ లు కమిటీ ని అభిన ందించారు ఎల్టా జిల్లా స్తాయి పోటీ పరీక్ష నిర్వహణ కు తగు ఉత్తర్వులు జారీ చేయాలని ఎల్టా బాద్యులు కోరారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ఏసీపీలు...





**కుత్బుల్లాపూర్** : నూతనంగా బాధ్యతలు తీసుకున్న మేడ్చల్ ఏసీపీ వెంకట్ రెడ్డి, చేవెళ్ల ఏసీపీ ప్రభాకర్ లు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## కన్నెకంటి కుసుమ గారి దశ దిన కర్మలకు హాజరై పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన చీమల వెంకటేశ్వర్లు




మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోత్తపేట గ్రామం లో మంగళవారం కన్నెకంటి కుసుమ గారి దశ దిన కర్మలకు హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు వారితో పాటు ఇల్లందు బి. బ్లాక్ అధ్యక్షులు తాడెం సామ్రాట్,ఇల్లందు మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు,మండల ప్రచార కార్యదర్శి ఏంపిటిసి మోహన్ జీ బానోత్,బయ్యారం గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రపురం ఏంపిటిసి భుక్యా లక్ష్మి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సంపత్, గార్ల యూత్ ప్రెసిడెంట్ %+%. శ్రీను,మండల సోషల్ మిడియా కో ఆర్డినేటర్ కొల్లిపాక రవి,బోమ్మకంటి రాంబాబు,గంగావత్ రవి నాయక్ ,భుక్యా క్రిష్ణ,మాతంగి ఉపేందర్,రాముర్తి,కరంపుడి. రాజు,మాడే బాబు, వెంకన్న, రఘు, గొగ్గెల పాపారావు,కాయం,రమేష్, నవీన్, తదితరులు ఉన్నారు

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో ధర్మారం గ్రామానికి చెందిన హట్కరి హనుమంతరావు సోదరుని వివాహ వేడుకలో రాష్ట్ర యువ నాయకులు హరీష్ షిండే మరియు పిట్లం మండల ఎంపీపీ కవిత విజయ్ పాల్గొని, వివాహ వధూవరులను ఆశీర్వదించారు. సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ కలకాలం నూరేళ్ల ఆయుషుతో పిల్లాపాపలతో చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి పాండు పాటిల్, చిన్న కొ డప్ గల్ సర్పంచ్ కవిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంతోష్, విజయ్, ఆదిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ ఉన్నత చదువు కోసం పేద విద్యార్థికి చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ కి చెందిన సుజాత కుమార్తె తరుణి అనే పేద విద్యార్థికి ఎంబీబీఎస్ ఉన్నత చదువులకోసం స్వంత డబ్బులతో ఈ విద్యా సంవత్సరంకు గాను కాలేజీ ఫీజు 25,000 /- రూపాయలను చెక్కు రూపేణా చెల్లించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్బంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ నా స్వంత డబ్బులతో చదివిస్తూ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటూ ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ వారి జీవితాలలో వెలుగులు నింపడానికి నా వంతు సహాయ సహకారాలను అందిస్తున్నాను అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. వైద్య విద్యానభ్యసించడానికి గాను కాలేజీ ఫీజు ల నిమ్మితం ఈ విద్య సంవత్సరంకు గాను 25,000/- రూపాయలను చెక్కు రూపేణా ఇవ్వడం జరిగినది అని, వారి ఆర్థిక స్థోమత లేక పేదవారు కావడం వలన కాలేజీ ఫీజు కట్టుకోలేని స్థోమత లేకపోవడం చదువలకు ఆటంకం కల్గకుండా ,విద్యార్థి భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని 25,000/- రూపాయలను చెక్కు రూపేణా కట్టడం జరిగినది అని, ,వారి ఆర్థిక పరిస్థితికి చలించి ప్రభుత్వ విప్ గాంధీ ముందు కు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని, మంచి భవిష్యత్తు ను ఏర్పరచుకొని ఉన్నత లో స్థిరపడలని ప్రభుత్వ విప్ గాంధీ విద్యార్థి తరుణి ను ఆశీర్వదించడం జరిగినది .ఎప్పుడు ఏ సహాయం కావల్సిన తన వంతు కృషి చేస్తానని విద్యార్థికి చెప్పడం జరిగినది . దీనికి విద్యార్థి మరియు కుటుంబ సభ్యులు స్పందిస్తూ కాలేజీ ఫీజు కొరకు ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రభుత్వ విప్ గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెల్పడం జరిగినది ,మంచిగా చదువుకొని ,పది మందికి ఉపయోగపడేలా ఉంటానని ,నా పై చదువులకు ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రభుత్వ విప్ గాంధీ ని జీవితం లో ఎప్పటికి మర్చిపోలేనని విద్యార్థి చెప్పడం జరిగినది .

ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బ్రిక్ శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని, రాష్ట్రపతి పదవిచ్చినా బీజేపీలో చేరను

**రామనగర్, జనవరి 31:** ప్రధాని, రాష్ట్రపతి పదవి ఇచ్చినా తాను బీజేపీలో చేరబోనని కాంగ్రెస్ నేత, కర్ణాటక మాజీ సీఎం సిద్ధరామయ్య తెలిపారు. మాగడిలో మంగళవారం ఓ ర్యాలీలో ప్రసంగిస్తూ.. అధికారం కోసమే కొన్ని పార్టీలు బీజేపీతో చేతులు కలుపుతున్నాయని విమర్శించారు. 'హిందూ వ్యతిరేకిగా నాపై బీజేపీ ముద్ర వేసింది. ఆ పార్టీ ఎమ్మెల్యే, జాతీయ ప్రధాన కార్యదర్శి సీటీ రవి నన్ను సిద్ధరాముల్లా ఖాన్ అని సంబోధిస్తున్నారు. జాతిపిత మహాత్మా గాంధీ నిజమైన హిందువు.

# డ్రైనేజి (యు జి డి) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ





మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్ పెట్ లోని గ్రీన్ వ్యాలీ కాలనీ లో రూ. 65.00 అరవై ఐదు లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి (యు జి డి) నిర్మాణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మరియు మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్ కి ఒక కిలో మిటర్ (1 కిలోమీటర్) మేర చొప్పున భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులు మంజూరి అయినవి అని దానిలో భాగంగా ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు,అత్యవసరం ఉన్న చోట,నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేశారు. . ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, యు జి డి వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ప్రభుత్వ విప్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగాసంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకం లో మంత్రి కేటీఆర్ సహకారం తో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.

**శంకుస్థాపన చేసిన కార్యక్రమాల వివరాలు :**

**మంజూరైన అభివృధి పనుల వివరాలు...**

1.మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్ పెట్ లోని గ్రీన్ వ్యాలీ కాలనీ లో రూ. 65.00 అరవై ఐదు లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి (యు జి డి) నిర్మాణ పనులు.

పైన పేర్కొన్న యు జి డి పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జిఎం రాజశేఖర్, డీజీఎం నాగప్రియ ,మేనేజర్ సాయి చరిత మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వార్డు మెంబర్లు,ఏరియా,కమిటి మెంబర్లు,బూత్ కమిటి మెంబర్లు,కాలనీ వాసులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకునూరు మురళి బిజెపి ఏజెంట్ గా వ్యవహరించడం దుర్మార్గం

**డా' బొల్లికొండ వీరేందర్ బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు**




హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువత నాయకులు డాక్టర్ బి వీరేందర్ మాట్లాడుతూ... మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి అంబేద్కర్ కాలనీలో బిజెపి ఏజెంట్ గా వ్యవహరించడం దుర్మార్గం. మతిస్థిమితం కోల్పోయి ఇష్టం వచ్చినట్లు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ మాట్లాడటం సిగ్గుచేటు. కేవలం రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే లక్ష్యం పెట్టుకున్నవు తప్ప మరొకటి కాదు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రయోజనాలను దెబ్బతీసే కుట్రలు చేస్తున్న బిజెపిపై మాట్లాడకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై మాట్లాడటం సిగ్గుచేటు. దిని బట్టి నువ్వు బిజెపి ఏజెంట్ గా వ్యవహరిస్తున్న విషయం అందరికీ అర్థమవుతుంది. నీ ముసుకు రాజకీయం ఎవరికి తెలియదు అని అనుకుంటున్నావు .నువ్వు రాజకీయం చేయాలనుకుంటే బిజెపి పార్టీలో చేరి రాజకీయం చెయ్యి అంతేగాని సభ్యత, సంస్కారం లేకుండా నోటికి ఎంత మాట వస్తే అంత మాట్లాడటం తగదు. మా ప్రజా నాయకుడైన పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నావు నికు దమ్ము ధైర్యం ఉంటే నువ్వు చేసిన ఆరోపణలు రుజువు చెయ్ లేకుంటే బేషరతుగా క్షమాపణ చెప్పాలి. గత 25 సంవత్సరాల నుండి పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి చేస్తుంటే ఓర్చుకోలేని వారు నిన్ను ఏజెంట్ గా పెట్టుకొని రాజకీయం చేస్తున్నారు. వినయ్ భాస్కర్ మొదటి నుంచి పేదల పక్షపాతి, కార్మికుల పక్షపాతి బడుగు బలహీన వర్గాలకు ఆపద వస్తే అండగా ఉండే వ్యక్తి అలాంటి వారిపై అసత్య ఆరోపణలు చేయటం దుర్మార్గం. నివు ఎవరు ఏజెంట్ గా మరి ఎన్ని ఆరోపణ చేసిన ప్రజలు ఎవరు నమ్మరు వినయ్ అన్నతో ఈ ప్రాంత ప్రజలకు 40 సంవత్సరాలగా అవినాభావ సంబంధం ఉంది.

తప్పకుండా పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పేదలకు ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వము సిద్ధంగా ఉంది. అంబేద్కర్ కాలనీ వాసులతో అనేకసార్లు మాట్లాడటం జరిగింది. కాలనీవాసుల అభిప్రాయంకు అనుగుణంగా ఇల్లు కేటాయింపు జరుగుతది. ఎమ్మెల్యే గారు అనేకసార్లు కాలనీవాసులతో కలెక్టర్ సమక్షంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి చర్చించారు. అంబేద్కర్ కాలనీవాసులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు అక్కడ నివసిస్తున్న పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.మీ కష్టసుఖాలలో తోడు ఉండేది మన ఎమ్మెల్యే కాబట్టి ఇట్లాంటి వారు ఎవరు వచ్చినా ఏ ఆరోపణ చేసిన నమ్మొద్దు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ పాలమాకుల కొమరయ్య యూనివర్సిటీ ఇన్చార్జి జెట్టి రాజేందర్ , అశోక్ కుమార్, కిషోర్ మొదలైన వారు పాల్గొన్నారు.

# కురివి వీరభద్రస్వామి 18 తారీకున జరిగే జాతరకు సమీక్ష సమావేశం..



ఫిబ్రవరి 18 వ తారీకు జరగబోయే కురవిలో భద్రకాళి సమేత వీరభద్రస్వామి జాతర, కళ్యాణము ఉన్నందున మంగళవారం ఎమ్మెల్యే రెడ్యానాయక్ కురవి దేవాలయం కు విచ్చేసి మొదట స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం నాగమయ్యా దేవాలయం లో అధికారులతో,ప్రజాప్రతినిధులతో జాతర పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర పనులలో ఎటువంటి జాప్యం జరుగవద్దని అధికారును ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ. కొమురయ్య, ఎంపీపీ గుగులోత్ పద్మవతి రవినాయక్ , ఆలయ ఈవో సత్యనారాయణ, ఆలయ చైర్మన్ బాదావత్ రామునాయక్, మండల అధ్యక్షులు తోట లాలయ్య,బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, స్థానిక సర్పంచ్ నూతక్కి పద్మా నర్సింహారావు,ఎంపీటీసీ చిన్నం భాస్కర్, కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి,తహశీల్దార్ ఇమ్మనియెల్,ఎంపీడీఓ సరస్వతి,సీనియర్ నాయకులు ఎర్రంరెడ్డి సుధాకర్ రెడ్డి, ఆర్ బి ఎస్ కురవి గ్రామ కన్వీనర్ బెడద వీరన్న,మాజీ ఆలయ చైర్మన్ బాదావత్ రాజునాయక్, మాజీ ఎంపీపీ గుడిబోయిన రామచంద్రయ్య, మాజీ వైస్ ఎంపీపీ పెద్ది వెంకన్న,ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు,అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏ సి డి పేరుతో ప్రజలపై అదనపు విద్యుత్ చార్జీలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

**• సిపిఐ ఎంఎల్ ప్రజాపంద**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... ఏ సి డి బిల్లు రద్దు చేయాలని వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తును ఉచితంగా సరఫరా చేయాలని కరెంటు కోతల్ని ఎత్తివేయాలని డిమాండ్స్ చేస్తూ మంగళవారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో నీ విద్యుత్ సబ్స్టేషన్ ముందు సిపిఐ ఎంఎల్ ప్రజాపందా దాని అనుబంధ రైతు సంఘాల సబ్ డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో విద్యుత్ సబ్స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ ప్రజాపందా బయ్యారం సబ్ డివిజనల్ కార్యదర్శి బిల్లా కంతి సూర్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహ వినియోగదారుల మీద ఏసీడీ పేరుతో అదనపు విద్యుత్ భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. అలానే వ్యవసాయ రైతులకు 24 గంటల ఉచిత కరెంటు సరఫరా చేస్తామని చెప్పి దానిని అమలు చేయడం లేదని అన్నారు విద్యుత్ ఛార్జీలను ప్రజల నుండి ముక్కు బండి వసూలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చెప్పేది ఒకటి చేసేది మరొకటి లాగా ఉందని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్తు పూర్తిస్థాయిలో అందిస్తామని చెప్పి కోతలు అనేవి లేకుండా చేస్తామని దానిని అమలుకు




పూనుకోవడం లేదని అన్నారు కానీ తెలంగాణ రాష్ట్రంలో విపరీతమైన కరెంటు కోతలు విధిస్తూ ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు 24 గంటల నాణ్యమైన కరెంటును ప్రజలకు సరఫరా చేయాలండి డిమాండ్ చేశారు కరెంటు కోతలను ఎత్తివేయాలని వ్యవసాయ రైతులకు 24 గంటల విద్యుత్ను అందించాలని డిమాండ్ చేశారు..ఏ సి డి పేరుతో ప్రజలపై అదనపు విద్యుత్ భారాన్ని వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మ గాని సత్యం, సిపిఐఎంఎల్ ప్రజాపదా సబ్ డివిజన్ నాయకులు జక్కుల యాకయ్య, పార్టీ టౌన్ కమిటీ సభ్యులు ముత్యాల భద్రయ్య , గుర్రం పూర్ణ,భక్తుల కృష్ణ , గుట్టయ్య ,గణేష్ ,సోమిరెడ్డి , రవి ,ప్రభాకర్ ,తదితరులు పాల్గొన్నారు .

# డివిజన్ పరిశుభ్రతకు ప్రజలందరూ సహకరించాలి

## కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి




**ఎల్బీనగర్ :** హయత్ నగర్ డివిజన్లోని సుభద్ర నగర్ లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్వహించిన మాస్ క్లీనింగ్ డ్రైవ్ లో స్థానిక కార్పొరేటర్ కళ్యాణ్ నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ వాసులందరూ డివిజన్ పరిశుభ్రత కోసం సహకరించాలని చెత్తను కాలు ప్రదేశాలలో వేయకుండా స్వచ్ఛ ఆటోలో మాత్రమే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాంకి సిబ్బంది, భాజపా మల్కాజ్గిరి పార్లమెంటరీ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ రంగారెడ్డి జిల్లా ఎస్సీమోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలను పరిశీలించిన ఏ డి ఏ.

కామారెడ్డి జిల్లా పిట్లం గ్రామంలో వ్యవసాయ సంచాలకులు బిచ్కుంద డివిజన్ అధికారి ఏ డి ఏ వరి పంట పొలాలను పరిశీలించారు. సందర్భంగా వారు పంట పొలాల గురించి మాట్లాడుతూ వరిలో ఎక్కువగా మోగే పురుగు వస్తున్నందు వలన దాని నియంత్రణకు కార్బో ఫురన్ 3జి గుళికలు 10 కిలోలు లేదా కార్ టాప్ హైడ్రో క్లోరైడ్ 0.4 జి గుళికలు నాలుగు కిలోల చొప్పున పంటలో వాడాలని వారు సూచించారు. ఫైర్ చేయడానికి నెలరోజుల పైబడి ఉంటే కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు పిచికారి చేసుకోవాలనీ వరి పంటలో మోగి పురుగు ఎక్కువ కనిపిస్తున్నందున మందులు చల్లడం గానీ పిచికారి చేయడంతో మోగేపురుగు నివారించవచ్చుఅని ఏ ఈవో గీత మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో బిజేపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ పర్యటించారు






ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ఆదర్శ్ నగర్, ఇంద్రహిల్స్లి నందు ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు శేరిలింగంపల్లి బిజేపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ పర్యటించడం జరిగింది. స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం లో ఆయన పూజలు నిర్వచించారు, అనంతరం బీజేపీ జండా ఎగారవేసారు.

ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ ఎక్కడ చూసినా రోడ్లు లేవని సరైన సమయంలో నీళ్ళు రావటం లేదని 30 నిమిషాలు మాత్రమే నీళ్ళు వదలడం వల్ల అందరు అదే సమయం లో వాడతారని కావున నీళ్ళు వచ్చే ఆ 30 నిమిషాలు కూడ వారికి ఉపయోగ పడడం లేదని, అలాగే డ్రైనేజ్ వ్యవస్థ సరిగ్గా లేక రోడ్ల మీదకి ప్రవహిస్తున్న పరిస్థితి, వర్షాలు కురిసిన సమయంలో వర్షపు నీరు రోడ్ల మీదకి వచ్చి డ్రైనేజ్ నీరుతో కలిసి ఇంటిలోకి వస్తున్న పరిస్థితి ఉందని అలా ఉండటం వలన విపరీతమైన వాసన వస్తుందని, దోమలు పెరిగి మలేరియా డెంగ్యూ, వ్యాధులు వచ్చి చిన్న పిల్లలు ఆస్పత్రులకు నిరంతరం వెళ్ళవల్సివస్తుందని, ఆసుపత్రికి వెళ్ళాలి అంటే ప్రభుత్వ "బస్తీ దవాఖానల" కరువుతో ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం తీసుకుంటున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారని యోగానంద్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్ లకు పలుమార్లు తెలియపరచిన వారు స్పందించక సొంత ఖర్చులతో డ్రైనేజ్ బాగు చేసుకుంటున్నాం అని, వీది దీపాలు లేక సాయంత్రం 6 దాటితే వీధిలో నడవలేని స్థితిలో ఉన్నాము అంటున్న స్థానికులు ఆవేదన పడుతున్నారని ఆయన తెలియజశారు, ప్రజలు ఇన్ని సమస్యలను ఎదురుకొంటున్నా పట్టించుకోకపోవడం కెసిఆర్ ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే అరికె పుడి గాంధీ నిర్లక్ష్య దొరణకి నిదర్శనం అని వారికి ప్రజా సమస్యలు కనపడవు, వినపడవు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి బీజేపి పార్టీ తల పెట్టిన "మీ సమస్య మా పోరాటం" ద్వారా ఈ సమస్యల పై పోరాడి త్వరలోనే వీటి నుండి ప్రజలకు విముక్తి కలిపిస్తామని వారికి యోగానంద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సురభి రవీందర్, రామరాజు, విజిత్ వర్మ, ట్టప్ప రఘు, సేతు రామన్, పాలష్, బీపుల్, రామక్రిష్ణ, సిద్దు, నరసింహ, రామకృష్ణ, రత్నకుమ్టార్, లడ్డూ, నర్సింహ మరియు అభిమానులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్...



**కుత్బుల్లాపూర్ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని గాలిపోచమ్మ బస్తీలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం పట్ల సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపై తప్పక ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com